క్లుప్తంగా

బీఆర్‌ఎస్ ఆఫీసులుగా రైతు వేదికలు

చింతపల్లి : గ్రామాల్లో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికలు బీఆర్‌ఎస్ ఆఫీసులుగా మారాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు వేదికలో రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన శాస్త్రవేత్తలను సమకూర్చకుండా గ్రామాల్లో రైతు వేదికలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని, రైతు వేదికలు బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు ప్రతిపక్ష నాయకులను తిట్టడం కోసం ఏర్పాటు చేసుకున్నట్లు ఉందని ఆరోపించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

పెద్దవూర : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో చేరేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ హిమవంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. టెన్త్‌లో ప్రవేశానికి 14ఏళ్లు, ఇంటర్‌లో ప్రవేశానికి 15 ఏళ్లు నిండి ఉండాలని తెలిపారు. పదో తరగతి వారు రికార్డ్ సీటు, ఆధార్‌కార్డులతో, పాస్‌ఫోటోలు, ఇంటర్ వారు పదో తరగతి మెమో, టీసీ, ఆధార్‌కార్డు, ఫొటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 89193 50463, 99085 45764 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అధిక ఫీజులను నియంత్రించాలని వినతి



నల్లగొండలో డీఈఓ భిక్షపతికి వినతిపత్రం అందజేస్తున్న మహేశ్

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదగోని మహేష్ గౌడ్ బుధవారం నల్లగొండలో జిల్లా విద్యాశాధికారి భిక్షపతికి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఒకవైపు స్కూల్ ఫీజులు, మరో వైపు డ్రస్, పుస్తకాల పేరుతో మరింత దోపిడీ చేస్తున్నారని వినతలో పేర్కొన్నారు. అధిక ఫీజులను వసూలు చేస్తున్న పాఠశాలలను గుర్తింపు రద్దు చేయడంతో పాటు పాఠశాల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న జైవీర్ రెడ్డి

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు మెంబర్ పెద్దబోయిన నాగేందర్ తల్లి పెద్దబోయిన కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి నాగేందర్ ఇంటికి వెళ్లి మృతురాలు కోటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, రాజారాం సింగ్, వెంకన్న, సైదులు, సంతోష్ కుమార్, బాలకృష్ణ, ఖలీల్ పాల్గొన్నారు.

పండ్ల మొక్కలు పంపిణీ



పర్వేదులలో మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మనోహర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలో సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ముస్తఫా, కరీం, వెంకటేశ్వర్లు, గంగయ్య, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

పెద్దవూర : మండలంలోని పర్వేదుల గ్రామ పంచాయతీలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎండీ సాధిక్, విజయ్ కుమార్,పాల్గొన్నారు.

వాహనదారులకు పార్కింగ్ తిప్పలు

- స్థలాలు లేకపోవడంతో రోడ్లపైనే వాహనాల నిలుపుదల
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



దేవరకొండ పట్టణంలో రోడ్లపై నిలిపిన వాహనాలు

దేవరకొండ : దేవరకొండ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటయ్యాక వ్యాపార, వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందుతుంది. దీంతో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన ఎంతో మంది నిత్యం వివిధ పనుల నిమిత్తం పట్టణానికి రోజూ రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీంతో దేవరకొండ పట్టణంలోని ప్రధాన రహదారులు నిత్యం రద్దీగా మారుతున్నాయి. ఇదిలా ఉంటే ఆయా వాణిజ్య సముదాయాల వద్ద వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేకంగా స్థలాలు లేకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా దుకాణాల ఎదుట రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తరుచూ ఇబ్బందులు

నిత్యం వందల సంఖ్యలో వాహనాలు దేవరకొండ ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగిస్తుండగా వివిధ పనుల నిమిత్తం దేవరకొండ పట్టణానికి వచ్చే వారితో పట్టణంలో నిత్యం రద్దీ వాతావరణం ఉంటుంది. పట్టణంలో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తినప్పుడల్లా మున్సిపల్, పోలీసు అధికారులు హడావుడి చేయడం సర్వసాధారణమైపోయింది. పట్టణంలోని ఆయా వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కాలినడకన వెళ్లే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రధానంగా పట్టణంలోని బస్టాండు, విష్ణు కాంప్లెక్స్, చేనేత సహకార సంఘం, రహదారిబంగ్లా, డిండి ఎక్స్‌రోడ్డు వంటి ప్రధాన ప్రాంతాల్లో వాహనాలను వాహనదారులు ఇష్టారాజ్యంగా నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దీంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను రోడ్లపై నిలిపే క్రమంలో పోలీసులు ఆన్‌లైన్ ద్వారా చాలానాలు విధిస్తుండడంతో వాహనదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కాగా ఇప్పటికైనా పట్టణ పరిధిలోని ఆయా వ్యాపార, వాణిజ్య సముదాయాల వద్ద వాహనాలకు అవసరమైన పార్కింగ్ స్థలాలను కేటాయించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి



దేవరకొండ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం చుట్టు పక్కల నుంచి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అందుకు అనుగుణంగానే వాహనాల రద్దీ సైతం పెరుగుతుంది. దీంతో పట్టణంలో కొంత మేర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ప్రత్యేకంగా పట్టణంలోని ఆయా రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారులు, పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులకు సహకరించాలి.వాహనాలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం.

\- సతీష్, ఎస్‌ఐ దేవరకొండ

ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలకు కాంగ్రెస్సే కారణం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



కొండమల్లేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలకు కాంగ్రెస్సే కారణమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం పడ్మట్‌పల్లి రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 95 శాతం మంది రైతులకు 3 గంటల విద్యుత్ చాలంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సమావేశంలో మారుపాకుల సురేష్‌గౌడ్, టీవీఎన్.రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, పర్వతాలు, శ్రీనివాస్‌రెడ్డి, రఘు, దస్రూ, శ్రీను, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

కొండమల్లేపల్లి : రైతులకు 3 గంటల విద్యుత్ మాత్రమే సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో రైతు వేదికలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించే పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పస్నూరి యుగంధర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, మేకల శ్రీనివాస్‌యాదవ్, నేనావత్ రాంబాబునాయక్, తులసిరాం, మాడ్గుల యాదగిరి, నేనావత్ శంకర్‌నాయక్, నేనావత్ బలరాం, మధునాయక్, బొడ్డుపల్లి కృష్ణ, హరికృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దే

చింతపల్లి : వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దేనని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెల్వలపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ మరింత కరువు అవుతుందని, రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి కేవలం 3గంటల విద్యుత్ చాలని అనడం రైతు వ్యతిరేకి అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గుస్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గోపిడి కిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, మాస భాస్కర్, బూరుగు ధనమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న సంఘం నాయకులు

దేవరకొండ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. పీఆర్టీయూ టీఎస్ దేవరకొండ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చందర్‌నాయక్, ఎంఈవో మాత్రునాయక్, కిరణ్‌కుమార్, నక్క వెంకట్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

కొండమల్లేపల్లి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయూ టీఎస్ వార్షిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు శ్రీను, మండల అధ్యక్షులు రమేశ్, ప్రధాన కార్యదర్శి జగదీశ్, దామోదర్, మాధవ, సీహెచ్.ఈదయ్య, సీహెచ్.శ్రీనివాస్, చీన్యానాయక్, ఎ.నాగరాజు, ఎం.వెంకట్‌రెడ్డి, లోక్యానాయక్, జగదీశ్వర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరుగు సొమ్ము రైతు ఖాతాల్లో జమచేయాలి

గుర్రంపోడు : మండలంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేసి రికవరీ చేసిన సొమ్మును రైతుల ఖాతాల్లో జమచేయాలని మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం నల్లగొండలో డీఎస్‌ఓను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులు తేరటిగూడెం, కొప్పోలు గ్రామల్లో విచారణ జరిపినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై రైతుల్లో అధికారుల పాత్రపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దళారుల నుంచి సొమ్ము రికవరీ చేసి రైతులకు చెల్లించని పక్షంలో త్వరలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆవుల వెంకన్న, ఎంపీటీసీ ఆవుల వెంకన్న, శంకర్‌గౌడ్, బొమ్ము శ్రీనివాస్, కమతం జగదీశ్‌రెడ్డి, అన్నేపర్తి శివాజీ శర్మ, గణేష్ నాయక్, పృధ్వీ, ఆవుల మహేష్, మండల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



దామరచర్లలో రాస్తారోకో చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

మిర్యాలగూడ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌లు అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి–అద్దంకి రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామన్నగౌడ్, శంభయ్యమాదిగ, కుమార్, మంజుల, శ్రీకాంత్, నాగునాయక్, గుంజ సాంబ, మహాలక్ష్మీ, సరిత, నాగలక్ష్మీ, శ్వేత, చంద్రకళ, నాగరాజు, శ్రీను, శ్రీరాములు, పాపా, సిద్దు, నరేష్, శ్రీనివాస్, హరికృష్ణ పాల్గొన్నారు.

సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



హాలియాలో వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ రాంబాబు

హాలియా : పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హాలియా ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రాంబాబు అన్నారు, నరేష్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంలో ఖాతాదారులు నదగు డిపాజిట్, ఉపసంహరణ సేవలతో పాటు కేవైసీ సౌకర్యం, బీమా సేవలు, పాస్ బుక్ ప్రింటింగ్ తదితర సేవలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్‌బీఐ ఎఫ్ఐ మేనేజర్ శ్రీకాంత్, పే పాయింట్ అధికారి కంకు నరేష్, నరేష్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్, సేవా కేంద్రం నిర్వాహకుడు ఆదిత్య, స్టాఫ్ మల్లిఖార్జున్, మల్లేశ్వరీ, మురళి, సంతోష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా : ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ హాలియా డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు వడిత్య రాజు, కొడుమూరి వెంకట్రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వరరావు, చెన్ను వెంకట్‌రెడ్డి, సలిగంటి ప్రతాప్, ఈగల లింగయ్య, మన్నెం వెంకటేశ్వర్లు, ఎరనాగుల సైదులు, చింతపల్లి రవి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, నాయకులు కృష్ణ, నాగేశ్వర్, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, మోతీలాల్, కృష్ణ, రామకృష్ణారెడ్డి, జానీమియా, మహేష్, అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



మిర్యాలగూడ: మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ : అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య కోరారు. నియోజకవర్గంలో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, బీఎల్‌ఓ, యాప్ తదితర విషయాలపై బుధవారం బూత్ లెవల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్స్‌కు స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉంటే అనేది రాజ్యాంగ విరుద్ధమని, అందుకు స్పెషల్ రివిజన్ -2(ఎస్ఎస్ఆర్ -2) ఏర్పాటు చేసి బీఎల్‌ఓలకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. ప్రతి బీఎల్‌ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫాం-6, 7, 8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీలాల్దార్ ఎం.అనిల్‌కుమార్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది కల్పన, జాని, షరీఫ్, సందీప్, సత్యనారాయణ, జమాల్, శ్యాంసుందర్, ఎల్ఎల్ఎంటీ బాలు, డీఎల్ఎంటీ గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, రాజు, రామచంద్రు, సైదులు, జనార్దన్, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బీఎల్‌ఓ, సూపర్‌వైజర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌తో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఓటరు లిస్టు తయారు చేయడం, ఓటరు సవరణలు, ఓటు బదిలీలు చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని తొలగించడంతో పాటు ఇంకా ఏమైనా తప్పులు ఉన్నట్లయితే బీఎల్‌ఓలు సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులుగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రంగారెడ్డి, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ పాపిరెడ్డి, దేవేందర్, శేషయ్య, ప్రసాద్, బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం గ్రామ స్థాయి బీఎల్‌ఓలకు ఓటరు నమోదుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బీఎల్‌ఓలకు ప్రత్యేక శిక్షణతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మాస్టర్ ట్రైనర్స్ సూచనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య పాల్గొన్నారు.

గిరిజన బంధును ప్రవేశపెట్టాలని సీఎంకు లేఖ

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖను రాశారు. బుధవారం పట్టణంలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనావత్ సిద్దునాయక్ మాట్లాడారు. తం డాలను అభివృద్ధి చేశామని చెబుతున్నా బీఆర్‌ఎస్ నేతలు ఎక్కడా అభివృద్ధి చేశారో చూపించాని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి, చందునాయక్, త్రిపురారం సంఘం మండల అధ్యక్షులు ఆర్. చంటి నాయక్, డి. సంతోష్‌నాయక్, పవన్‌నాయక్, కిషన్‌నాయక్, లిట్టు నాయక్, రామునాయక్, స్వామినాయక్, నాగేంద్ర నాయక్, కిరణ్‌నాయక్, పవన్‌నాయక్, హనుమా నాయక్ తదితరులున్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

దేవరకొండ : ఆలిండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండలోని వృద్ధాశ్రమంలో బుధవారం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, ఏకుల అంబేద్కర్, ఆదిరాల రమేశ్, ఆదిరాల రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డి సేవలు మరిచిపోలేం



బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కమిషనర్‌గా రవీందర్‌రెడ్డి అందించిన సేవలు మరిచిపోలేనివని చైర్‌పర్సన్ కర్ణఅనూషాశరత్‌రెడ్డి అన్నారు. బదిలీపై పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీకి వెళ్లిన ఆయనను చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు , బీఆర్‌ఎస్ నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైస్ చైర్మన్ బిన్ని, కౌన్సిలర్లు రామకృష్ణ, రమేశ్‌జీ, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, నాయకులు మోహన్‌నాయక్, ఆదాసు విక్రం, సిబ్బంది నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుడుగుంట్ల శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. శ్రీను కుటుంబం పేదరికంలో ఉందని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మేకల వెంకన్న రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటి, మహేష్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



చింతపల్లి మండల కేంద్రంలో భిక్షాటన చేస్తున్న కార్మికులు

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు బుధవారం మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాలె నర్సింహారెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, కొండూరు భవానీపవన్‌కుమార్, ఎండీ.యూనూస్, కిన్నెర హరికృష్ణ, ఉమేర్, రమేశ్, యాదయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

కొండమల్లేపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీసీసీ సభ్యుడు దూదిపాల వేణుధర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివ గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం కార్మికులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంఏ.సిరాజ్ ఖాన్, ఎంఏ.ఖైసర్‌ఖాన్, బక్కలయ్య, ఏకుల సురేస్, ఖదీర్, సేవాలాల్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిస్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్దేశించి బుదవారం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్ము కోటేశ్వరరావు, సత్యనారాయణ, విజయ్, భాగ్యమ్మ, వెంకటమ్మ, రాములు తదతరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం కూడా కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు కుర్ర సక్రు, ఉపాధ్యక్షులు సుశీల, ప్రధాన కార్యదర్శి ధనావత్ కన్వర్‌లాల్, కోశాధికారి బంగారమ్మ, కార్యదర్శి దేశోజు యల్లాచారి, సహాయ కార్యదర్శి సైదులు, విజయ, వాసు, సైదయ్య, పున్నయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

చింతపల్లి : ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. బుధవారంతో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మాడ్గుల సైదులు, యాదయ్య, లింగమ్మ, శాంతమ్మ, నర్సింహా, అబ్బయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంతోష్

నల్లగొండ క్రైం : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆర్ఐ సంతోష్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్కలేటర్‌పై విద్యార్థులను ఉంచి అతివేగంతో జరిగే ప్రమాదాలు, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి నడిపితే జరిగే ప్రమాదాలు, నిద్రమత్తులో జరిగే ప్రమాదాలు, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్‌టెక్‌తో జరిగే ప్రమాదాలు, సిగ్నల్ జంప్, రాంగ్‌రూట్‌లో వెళితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ సంపత్, ఏఎస్ఐ జహీంగీర్, కాంతరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మడుగు కాదు.. రహదారే!



మాడుగులపల్లి సబ్‌స్టేషన్ వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై నిలిచిన వర్షపు నీరు

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై సగానికిపైగా వర్షపు నీరు నిలిచి మడుగును తలపిస్తోంది. ఏళ్లు గడుస్తున్నా రోడ్డు వెంట అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మించకపోవడంతో తేలికపాటి జల్లు కురిసినా వీధుల్లోని వర్షపు నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వరద కారణంగా వాహనదారులు ఒకవైపు నుంచే వెళ్తున్నాయి. అధికారులు స్పందించి రహదారిపై వర్షపు నీరు నిలువకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.